నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
మంగళవారం 22 జూలై 2025
పేజీలు 8





# అధికారుల గైర్హాజరు పై కలెక్టర్ అసహనం

- పలుసార్లు ఆగ్రహించిన తీరు మార్చుకోని జిల్లా అధికారులు
- పిజిఆర్ఎస్‌లో వినతులు స్వీకరించిన కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



ప్రజా ఫిర్యాదులు అందుకుంటున్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లా అధికారుల పనితీరుతో కలెక్టర్‌కు అసహనం పెరుగుతుంది. సాధారణ కార్యక్రమాల విషయం పక్కనపెడితే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి కూడా జిల్లా అధికారులు గైర్హాజరు అవుతున్నారు. ఇదే విషయంపై గతంలో కలెక్టర్ రంజిత్ బాషా అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అప్పుడు మాత్రం కొన్నిరోజులు జిల్లా అధికారులు క్రమం తప్పకుండా పిజిఆర్ఎస్‌కు హాజరయ్యారు. తర్వాత కలెక్టర్ అరుపులు సహజ సామాన్యమే అన్నచందంగా మళ్లీ గైర్హాజరవుతూ కిందిస్థాయి ఉద్యోగులను పిజిఆర్ఎస్‌కు పంపిస్తున్నారు. తాజాగా ఈ విషయాన్ని మళ్లీ

మిగతా 2లో

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** పోలవరం, బానకచెర్లను అనుసంధానం చేసి మెట్ట భూములకు సాగునీరు అందించి రాయలసీమను సస్యశ్యామలం చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం కొత్తపల్లి మండలంలోని దుద్యాల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టీడీపీ నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానంద రెడ్డితో కలిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ముందుగా మంత్రికి ప్రజలు గ్రామ చివర నుంచి సచివాలయం వరకు భజంత్రీల నడుమ ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

మిగతా 2లో

## పోలవరం, బానకచెర్ల అనుసంధానంతో
# సీమ సస్యశ్యామలం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



దుద్యాలలో పర్యటిస్తున్న మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే జయసూర్య

# క్యాంటీన్‌లో వైద్యం..!!

- న్యూరాలజీ విభాగం చీఫ్ నిర్వాకం..!
- ప్రభుత్వ ఓపి అంటే చిన్నచూపా..
- ప్రభుత్వ వైద్యులకు ప్రైవేటు క్లీనిక్ అవసరమా..?
- ప్రైవేటు ప్రాక్టీసు పెడితే ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితి ఎలా..?
- సమస్య జఠిలమైన..సామాన్యమైనదైన ఒకటే వైద్యం..!!
- ముఖ్యమైన మందులు బయటకు రాస్తున్న పీజీ వైద్యులు
- వైద్యానికి వచ్చిన వెంటనే పరీక్షలు రాయము..
- బ్రెయిన్‌డెడ్ మరణాల నివారణ ఎలా..?



క్యాంటీన్‌లో టీ తాగుతున్న న్యూరాలజీ హెచ్ఓడి, ప్రొఫెసర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం వచ్చే వారిలో ఒక్కొక్కరి సమస్య ఒక రకం. ఈ మధ్య కాలంలో బ్రెయిన్ స్ట్రోక్‌తో వచ్చి బ్రెయిన్ డెడ్ మరణాలు ఎక్కువగానే ఉన్నాయి.

మిగతా 2లో




ప్రైవేటు క్లినిక్

# రైతులకు సహకారం అందిస్తాం

- సొసైటీ అభివృద్ధికి బాటలు వేస్తాం..
- త్రీమెన్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి



గాజుల గోపాల్‌తో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే బివి

# నకిలీ పట్టాదారు పాసుబుక్కుల తయారీ ముఠా అరెస్టు



వివరాలు వెల్లడిస్తూ మాట్లాడుతున్న డీఎస్పీ ప్రమోద్

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** నకిలీ పట్టాదారు పాసు బుక్కుల తయారీ ముఠాను సోమవారం సీఐ హనుమంతు నాయక్ అరెస్టు చేసినట్లు ఆళ్ళగడ్డ డీఎస్పీ ప్రమోద్ తెలిపారు. డీఎస్పీ వివరాల మేరకు సంజామల మండలంలో నకిలీ పాసు బుక్కులు తయారీ చేసిన కేసులో

మిగతా 6లో

# నకిలీ ఆర్‌సిలు తయారు చేస్తున్న ముఠా అరెస్టు

- నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడినట్లు డిఎస్పీ వెల్లడి..
- రెండు కార్లు,ఆర్‌సిలు తయారు చేసే 150 పివిసి కార్డులు,కంప్యూటర్,ల్యాప్‌టాప్, ప్రింటింగ్ మిషన్ స్వాధీనం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నకిలీ ఆర్‌సిలు, ఎన్‌ఓసిలు తయారు చేస్తున్న నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. సోమవారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ శేషయ్యతో కలిసి డిఎస్పీ బాబు ప్రసాద్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నంద్యాలకు చెందిన షేక్ సుభాన్,

మిగతా 7లో



నింధితులను చూపి మాట్లాడుతున్న డిఎస్పీ బాబు ప్రసాద్

# పోలవరం, బానకచెర్ల అనుసంధానంతో సీమ సస్యశ్యామలం

(మొదటి పేజీ తరువాయి)

కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనలోనే ఎన్నో సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించినట్లు తెలిపారు. రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు వారి తల్లి ఖాతాకు డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో సిసి రోడ్లతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని అన్నారు. వైఎస్ జగన్ శవ రాజకీయాలు చేస్తున్నట్లు తెలిపారు. జగన్ అసెంబ్లీకి రాకుండా ప్రజలను మభ్యపెడుతున్నట్లు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు పాలించిన వైసీపీ ప్రభుత్వం ఎక్కడా అభివృద్ధి చేయలేదని అన్నారు. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని తెలిపారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తదనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి తెలుగుదేశం పార్టీ చేస్తున్నట్లు



సుపరిపాలనలో భాగంగా కరపత్రాన్ని అందజేస్తున్న మంత్రి

తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిలోనే అన్ని మండలాల్లో సిసి రోడ్లు, సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి రహదారులు వేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మెన్ ప్రసాద్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి చింతామణి, తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరీ, మండల కన్వీనర్ నారపు రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ లింగస్వామి గౌడు, మల్లా రెడ్డి, రఫీ, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు సహకారం అందిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బివి

**నందవరం,(ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి) :** రైతులకు సహకారం అందించే దానిలో కూటమి పాలన ముందుంటుందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నందవరం సహకారసంఘం త్రీమెన్ కమిటి ప్రమాణస్వీకారంలో అయన ముఖ్య అథిదిగా పాల్గొన్నారు. సహకార సంఘం అద్యక్షులుగా దర్మాపురం గాజుల గోపాల్, ఉపాధ్యక్షులుగా నాగలదిన్నె తెలుగు మహేష్, డైరెక్టర్‌గా నందవరం దేవెళ్ల బీమశేఖర్ లు ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సహకార సంఘాలు తక్కువ వడ్డీలతో రుణాలు అందించడం జరుగుతుందన్నారు. పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లింపులు చేసుకుని మరోమారు అవసరాల మేరకు పంటరుణాలు పొందవచ్చన్నారు. సొసైటీల ద్వార రైతులకు ఎరువులు అందించడం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమైన పని అన్నారు. నందవరం సహకారం సంఘంలోని రైతులకు, ఖాతాదారులకు ప్రస్తుత కమిటి వారు ఎల్లవేళల అందుబాటులో ఉండి సేవలు అందిర్చడం జరుగుతుందన్నారు. ఇది రైతు ప్రభుత్వం కావున 2014 లో అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం రైతు రుణమాఫీ చెయ్యడం జరిగిందని గుర్తు చేశారు. పార్టీలో మంచి వ్యక్తుత్వం కనబరిచిన దర్మపురం గోపాల్ రైతులకు, ఖాతాదారులకు అందుబాటులో ఉంది సేవలు అందింస్తారని తెలిపారు.ఎరువుల విసయంలో అపోహలు వద్దు సహకార సంఘాలలో విరివిగా అందుబాటులో ఉంటాయని రైతుల ఆందోళన చెందకండని సూచించారు.

**నమ్మకం నిలబెడతా.. ధర్మపురం :** రైతులకు సేవ చేసుకునే బాగ్యం కల్పించిన మా ఎమ్మెల్యే బివి జయనాగేవ్వరరెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయ్యకుండా సహకారం అందించడం జరుగుతుందని సహకార సంఘం అధ్యక్షులు దర్మాపురం గాజుల గోపాల్ పేర్కొన్నారు. సోమవార ఆయన పదవీబాద్యతలు చేపట్టారు ఈసందర్భంగా రైతులు తమసమస్యలు విన్నపిస్తే ఎమ్మెలే బివి సకారంతో పరిష్కారం చూపుతా అన్నారు.

**విధేయతకు పట్టం అందుతుంది.. కాశీంవలి :** తెలుగుదేవం పార్టీ పట్ల విదేయతను చూపుతూ ఎన్నికల సమయంలో కష్టపడిన ప్రతి నాయకుడుకు, కార్యకర్తకు బివి కుటుంబం ద్రోహం చెయ్యదని నందవరం తెదేపా కన్వినర్ కాశీంవలి పేర్కోన్నారు. పార్టీలో బివి గెలుపుకు తన మిత్రుడు గాజుల గోపాల్ చేసిన కృషికి పలితం దక్కిందన్నారు. గోతులు తవ్వే వారిని బివి నమ్మరని గుర్తుంచుకోవాలన్నారు.

**సీనియర్ నేతలకు గుర్తింపు ఇవ్వండి.. మూగతి ఈరన్నగౌడు :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బివి కుటుంబానికి వెన్నటి ఉన్న సీనియర్ నాయకులను గుర్తించి పదవులు అందించాలని మాజీ జెడ్‌పిటిసి ముగతి ఈరన్నగౌడు బివి దృష్టికి తీసుకొచ్చారు. 2024 అధికారంలోకి వచ్చాక కొత్తవారిని నమ్మి పార్టీని కష్టాల్లో అంటిపెట్టుకున్న వారికి కూడా సముచిత స్థానం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజుగౌడు , వెంకటరామిరెడ్డి , టి మహేష్ , బీమశేఖర్, రామచంద్ర, చినరాముడు, కరణం సుధీర్ , కిషోర్, నాగలదిన్నె వీరేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# 'అన్నదాత సుఖీభవ'లో పేరులేని రైతుల నుండి వినతులు స్వీకరణ

**ఈ నెల 23వ తేదీలోపు అర్జీలు సమర్పించాలి**

**గడివేముల మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవ పోర్టల్ లో పేరు లేని రైతులు ఈనెల 23వతేదీ లోపు అర్జీలు సమర్పించాలని మండల వ్యవసాయ అధికారిపవన్ అన్నారు. సోమవారం మండల రెవెన్యూ అధికారి వెంకటరమణఅధ్యక్షతన వీఆర్వోలకు మరియు వ్యవసాయ సిబ్బందికి అన్నదాత సుఖీభవ పథకంలో పేరు లేని రైతుల నుండి అర్జీలుతీసుకోవాలనిఆదేశించారు.గడివేములమండలంలోని అర్హులై ఉండి అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల జాబితాలో పేరు లేని రైతులు ఈ నెల 23వ తేదీలోపు సంబంధిత రైతు సేవా కేంద్రంలో అర్జీలు సమర్పించాలన్నారు. ఆధార్ నెంబరు తప్పు పడిన రైతులు, జాయింట్ ఎల్పి సమస్య ఉన్న రైతులు, చనిపోయిన వ్యక్తి వారసులు మ్యుటేషన్ కొరకు అప్లై చేసుకోవాలని మరియు అలాగే రెవెన్యూ సమస్యలు సంబంధించిన ఉన్నవాళ్లు మీ అర్జీలను వీఆర్వోలకు మరియురైతు సేవాకేంద్రం సిబ్బందికి ఇవ్వాలని రైతులకు కోరారు. అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సాయం అందాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష. లబ్ధిదారుల జాబితాలో రైతులువారి పేరును తనఖీ చేసుకోవడాన్ని సులభతరం చేసేందుకు వ్యవసాయశాఖటోల్‌ఫ్రీనెంబరు,వెబ్‌సైట్అడ్రస్‌లను అందుబాటులో ఉన్నాయి. అన్నదాత సుఖీభవ పోర్టల్ 'స్టేటస్ చెక్' పై క్లిక్ చేసి, ఆధార్ నంబరును నమోదు చేయడంతో వివరాలు తెలుసుకోవచ్చు. టోల్ ఫ్రీ నంబరు 155251 నంబరుకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటలలోపు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. రైతు సేవా కేంద్రాల్లోని నోటీసు బోర్డుల్లోను అర్హుల జాబితా ప్రదర్శించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 95523 00009 కు మెసేజ్ చేసి ఆధార్ నంబరు నమోదు చేయడంతో అర్హత వివరాలు తెలుసుకోవచ్చు. రైతుల ఫిర్యాదుల స్వీకరణకు వీలుగా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో గ్రీవెన్స్ మాడ్యూల్ అందుబాటులో ఉంది. గ్రామ స్థాయిలో ఫిర్యాదు చేయాలని భావిస్తే సంబంధిత రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకుల లాగిన్‌లో ఫిర్యాదుల స్వీకరణకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల వీఆర్వోలు మరియు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.




# అధికారుల గైర్హాజరుపై కలెక్టర్ అసహనం

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రతి సోమవారం మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రజల సమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తారు. అందులో కీలకమైన లల్లా కేంద్రంలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమం అందులో మండలస్థాయిలో జరగని పనులు, డివిజన్ స్థాయిలో పెండింగ్ పెట్టిన పనులు, అక్కడికి వస్తాయి. వాటిని జిల్లా కలెక్టర్ పరిశీలించి ఫిర్యాదుకు సంబంధించిన ప్రభుత్వ విభాగం హెచ్ఓడిలకు రెఫర్ చేస్తారు. ఆ మేరకు ఆయా విభాగాల జిల్లా అధికారులు సదరు ఫిర్యాదుపై చర్యలు తీసుకొని ఫిర్యాదును పరిష్కరించాల్సి ఉంటుంది. అదే క్రమంలో ఫిర్యాదుల పరిష్కారంపై కూడా కలెక్టర్ పరిశీలన చేస్తూ ఎవరి దగ్గర ఎన్ని ఫిర్యాదులు పెండింగ్ ఉన్నాయని చెబుతూ వారిని ముందుకు నడిపిస్తుంటారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ అర్జీ తీసుకుని అర్జీలని ప్రభుత్వ విభాగాధిపతులకు ఇచ్చేందుకు పలానా హెచ్ఓడి అని పిలుస్తారు. అయితే అక్కడ హెచ్ఓడి లేకపోవడంతో ఫిర్యాదుదారుల ముందు కలెక్టర్ అధికారం తేలిపోతుంది. అదేక్రమంలో మరికొన్ని విభాగాల అధికారులను పిలువగా కిందిస్థాయి ఉద్యోగులు వచ్చారు. దీంతో కలెక్టర్ హెచ్ఓడి ఎక్కడ మీరు ఎందుకు వచ్చారు అని అడిగారు. వేరు వేరు కారణాలు చెప్పడంతో ఆయన అసహనం వ్యక్తం చేస్తూ అబ్సెంట్ అయిన వారందరు సాయంత్రం వచ్చి కలవాలని డిఆర్ఓకు ఆదేశాలు జారీ చేశారు. ఇదిలావుండగా గతంలో ఇలాంటి పరిస్థితి జరిగింది. అప్పుడు కూడా సేమ్‌టు సేమ్ అధికారుల గైర్హాజరు..కలెక్టర్ ఆగ్రహం..తర్వాత కలెక్టర్‌ను కలిసి వివరణ ఇచ్చుకోవడం తర్వాత కొన్నిరోజులు హెచ్ఓడిలు క్రమం తప్పకుండా హాజరు కావడం జరిగింది. ఇప్పుడు ఇది రెండోసారి ఇలా కలెక్టర్ ఆదేశాలను, ఆగ్రహాన్ని కూడా లెక్కచేయని జిల్లా అధికారుల పనితీరు ఏ విధంగా ఉంటుందో అంచనా వేయొచ్చని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

# క్యాంటీన్‌లో వైద్యం..!!

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమస్య యొక్క లక్షణాలు తెలియక ముందుగా చికిత్స చేయించుకోక ప్రాణాలు కోల్పోయిన ప్రజలు ఎందరో ఉన్నారు. ఈ సమస్యకు నివారణ మార్గం సంబంధించిన వైద్యులు ఓపిగ్గా ముందు జాగ్రత్తగా వివరిస్తే బ్రెయిన్ డెడ్ మరణాలను నివారించవచ్చు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిభ ఉన్న ప్రొఫెసర్లు సంబంధిత ఓపి విభాగాలలో ప్రజలను పరీక్షించి ముందుగా సంబంధిత వ్యాధుల యొక్క లక్షణాలను ప్రజలకు వివరిస్తే లక్షణాలను బట్టి ప్రజలు వారికున్న సమస్యను గ్రహించి ముందుజాగ్రత్తగా మెరుగైన వైద్యం తీసుకునే అవకాశం ఉంటుంది. పేరుకేమో ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి విభాగాలలో ప్రజలకు వైద్యం అందిస్తూ ప్రజా సేవ చేస్తున్నారనే భ్రమలో ప్రజలను మభ్యపెడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రజలకు మాత్రం అనుభవంతో ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యమైన వైద్యం అందిస్తున్నారని అర్థమై ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి విభాగాలలో చదువుకునే జూనియర్ వైద్యుల ద్వారా వైద్య సేవ అందిస్తున్నారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్యులు మాత్రం ఓపి విభాగాలకు చుట్టపుచూపుగా వచ్చి వెళుతున్నారంటా. ఉదాహరణకు సోమవారం న్యూరాలజీ ఓపి విభాగంలో హెచ్ఓడి మరియు ప్రొఫెసర్ వైద్యుడు ఓపి విభాగానికి చుట్టపుచూపుగా వచ్చి వెంటనే 11.53గంటలకు బయటకు వెళ్లారు. విభాగంలోని సిబ్బందిని ప్రజలు ప్రశిస్తే వార్డులోని పేషెంట్లను చూడడానికి వెళ్లారని ఒకరు, క్లాస్‌కు వెళ్లారని ఒకరు, ఏమో తెలియదని మరొకరు ఇష్టానుసారంగా సమాధానం చెప్పేవిధంగా ట్రైనింగ్ ఇచ్చారు. ఆ వైద్యుడు మాత్రం తీరా కెఎంసి క్యాంటీన్ మార్గాన తన కారులో వెళ్లి క్యాంటీన్ ముందు కారు ఆపి క్యాంటీన్‌లో టీగ్లాస్‌కు వైద్యం చేస్తున్నారు. క్యాంటీన్‌లోని సిబ్బంది ఒక టీ తాగి రెండు దాకా వెళ్లరని అనుకుంటున్నారు. ఈ వైద్యుడికి ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా ప్రైవేటు క్లీనిక్‌లో ప్రాక్టీస్ ఉండడం గమనార్హం. గతంలో బ్రెయిన్ స్ట్రోక్‌తో వచ్చిన పేషెంట్లకు ఈ వ్యాధికి మందులు లేవంటూ బయటకు రాసిచ్చిన దాఖలాలు కొన్ని ఉన్నాయి. అదే సమస్యతో వచ్చిన కొంతమందికి ఎటువంటి చికిత్స చేయకుండ వైద్యం కోసం వచ్చిన పేషెంట్‌ను బెడ్‌పై పడుకోబెట్టి వారి శవాలను బంధుమిత్రులకు ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఇటువంటి వైద్యులకు ఉన్నతమైన ప్రభుత్వ వైద్య ఉద్యోగం అవసరమా..?అని వైద్యం కోసం వచ్చే ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. వైద్యం అందించే తీరులో ఇంత నిర్లక్ష్యం ఉంటే ప్రజల ప్రాణాలంటే వీరికి ఏమాత్రం గౌరవం ఉంటుందో ప్రజలే ఆలోచించుకోవాలి. ప్రజలకు స్వచ్ఛమైన మనసుతో మెరుగైన వైద్యం అందించే వారికి ఉన్నతమైన పదవులిచ్చి మంచి విలువలతో కూడిన వైద్యులకు ప్రభుత్వ వైద్యం చేసే అవకాశం కల్పించాలని ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కోరుకుంటున్నారు.

# అంబేద్కర్‌కు నివాళులర్పించిన మంత్రి బాల

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**



మంత్రికి వినతిపత్రం సమర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

పట్టణంలోని పాతబస్టాండ్‌లోని అంబెద్కర్ విగ్రహానికి సాంఘీక సంక్షేమ శాఖ మంతి డోల బాలవీరాంజనేయ స్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సుపరిపాలనలో ముందుడుగు కార్యక్రమం లో పాల్గొనే క్రమంలో అంబెద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళుర్పించారు. దళిత సంఘాల నాయకులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేయడంతో స్పందించిన ఆయన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.

# ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**– నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్**



ప్రజా ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమీషనర

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి చట్టపరిధిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 121అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డా విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అర్జీలలో కొన్ని 19వ వార్డు చంద్రశేఖర్ నగర్ నందు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికుడు బి శ్రీనివాసరావు విన్నవించారు. 19వ వార్డు రాంప్రియా నగర్ నందు తమ నివాసాల వద్ద 15సెంట్లలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు ప్రవీణ్ రెడ్డి, గుర్రప్ప కోరారు.

# టీబీ వ్యాధి గురించి ఉన్న మానసిక రుగ్మతను తీసివేయాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు టీబీ వ్యాధి గురించి ఉన్న మానసిక రుగ్మతను తీసివేయాలని వైద్యాధికార డాక్టర్ మోతిలాల్ నాయక్ అన్నారు. కల్లూరు పిహెచ్‌సి పరిధిలోని పుసులూరు గ్రామంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రి పూట చెమటలు, బరువు తగ్గడం, 60ఏళ్లు పైబడిన వారు పొగత్రాగు వారు, మద్యం సేవించు వారు, పౌష్టికాహార లోపం ఉన్న వారందరికి టీబీ గళ్ల



పరీక్షలు,ఎక్సరేలు చేయించాలన్నారు. ఇందులో భాగంగా నిక్షయ్ శిబిరాలు ఏర్పాటు చేసి జన భగీదారిలో భాగంగా గ్రామంలోని ప్రజలకు టీబీ గురించి తెలియజేశామన్నారు. వీటితో పాటు ఎవరైనా నిరుపేద టీబీ రోగులకు గ్రామస్థాయిలో దాతల సహకారంతో ప్రతి నెల పౌష్టికాహారం అందచేయాలన్నారు. అనంతరం గ్రామంలో టీబీ వ్యాధిని జయించిన వారితో వారి అనుభవాలను ప్రజలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ భాగ్యలక్ష్మి, పిహెచ్ఎన్ నారాయణమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ సంపత్, సత్యం, మంజుల, టీబీ సూపర్‌వైజర్ నిషిత్, ల్యాబ్ సూపర్‌వైజర్ ఇమ్రాన్, పుసులూరు సిహెచ్ఓ హలీమా, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పుల్లమ్మ, ఆముదాల నీలవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంటసాగు మెలకువల పై శిక్షణ



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలంలోని భీమునిపాడు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో సోమవారం రైతులకు ఖరీఫ్ పంట సాగు మెలకువలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో నంద్యాల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు సరళమ్మలు రైతులకు అవగాహన కల్పించారు. ఖరీఫ్ పంటలైన మినుము, పెసర, మొక్కజొన్న, కంది, తదితర పంటలపైన రైతులకు అవగాహన కల్పించారు. వేసవి కాలంలో లోతు దుక్కుల వల్ల కలిగే ఉపయోగాలు, భూసార పరీక్షలు, వాటి ఆధారంగా ఎరువులు వాడకం, నాణ్యమైన విత్తనం ఎంపిక, విత్తన శుద్ధి, ఎరువులు, పురుగుల మందుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# 24 న వాహనాల వేలం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఎక్సైజ్ కేసులలో గతంలో పట్టుబడిన 65వాహనాలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఈ నెల 24వ తేదీన కర్నూలు తాలుక పోలీస్ స్టేషన్ నందు ఉదయం 10గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తాలుక పోలీసులు తెలిపారు. వేలంలో పాల్గొనే అభ్యర్థులు ముందుగా కర్నూలు తాలుకా పోలీస్‌స్టేషన్ నందు ధరావత్తు రూ.5వేలు చెల్లించి తమ పేరును నమోదు చేసుకుని వేలంపాటలో పాల్గొనాలన్నారు.

# ప్రమాదానికి గురైన విద్యార్థినికి న్యాయం



వెన్నెలకు చెక్కును అందచేస్తున్న బిట్స్ యాజమాన్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రమాదానికి గురైన విద్యార్థిని వెన్నెలకు బిట్స్ కాలేజీ యాజమాన్యం న్యాయం చేసిందని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మహిళా, మైనార్టీ, ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి తెలిపారు. సోమవారం బిట్స్ కాలేజీలో ఆమె మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం బిట్స్ కాలేజీలో చదువుతున్న విద్యార్థిని వెన్నెల బెంగళూరులోని స్టవ్ క్రాఫ్ట్ కంపెనీలో ఇంటర్షిప్ చేయడం జరిగిందని కంపెనీ విధుల్లో ఉన్న వెన్నెల అకస్మాత్తుగా ప్రమాదానికి గురై తన కుడిచేతి మూడు కట్ అయ్యాయని అన్నారు. బిట్స్ కాలేజీ యాజమాన్యం ఇంటర్‌షిప్‌కు పంపే విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకోలేదని ప్రమాదానికి గురైన విద్యార్థిని తల్లిదండ్రులు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మహిళా, మైనార్టీ,మహిళా ఐక్య సంఘం, ఎమ్మార్పీస్, జైభీమ్ ఆర్మీలు కలిసి చిన్నటేకూరు నందు గల బిట్స్ కాలేజీలో ధర్నా చేసినట్లు తెలిపారు. ధర్నా అనంతరం కాలేజీ యాజమాన్యంతో సంఘాల నాయకులు మాట్లాడి విద్యార్థినికి న్యాయం చేసినట్లు తెలిపారు. కాలేజీ యాజమాన్యం రూ.7లక్షల50వేలు వెన్నెలకు చెల్లిస్తామని తెలిపారని అందులో భాగంగా రూ.2.50లక్షలు సోమవారం అందచేసినట్లు తెలిపారు.

# డబల్ రోడ్డును నిర్మించాలని ఆర్అండ్‌బి ఎస్ఈకి వినతి



ఆర్అండ్‌బి ఎస్ఈకి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుంద,ధణాపురం ప్రధాన మార్గంమైన ఆర్అండ్‌బి రోడ్డుకు డబల్ రోడ్డును నిర్మించాలని ఆ శాఖా ఎస్ఈ మహేశ్వరరెడ్డికి ఆలూరు ఎమ్మెల్యే బుసిన విరుపాక్షి సోమవారం వినతిపత్రం ఇచ్చారు.రోడ్డు అధ్వాన్నస్థితికి చేరుకోవడంతో రోడ్డు మార్గంలో ప్రయాణికులు నరకాన్ని చూస్తున్నారని ఇటీవలే రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన తెలిపిన విషయం ప్రజలకు విధితమే.అయినా ప్రభుత్వం,ప్రభుత్వాధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు.సోమవారం కర్నూల్‌లో ఆ శాఖా ఎస్ఈని కలిసి రోడ్డు సమస్యను వివరించారు.ఆ రోడ్డు మార్గంలో ఏన్నో ప్రమాదాలు జరిగాయని,ప్రజల ప్రాణాలు కూడా కోల్పోయారని అధికారికి చెప్పారు.రోడ్డుకు పడిన పెద్ద పెద్ద గుంతలకు కనీసం మట్టిని వేసి పూడ్చే వారు లేకపోయారా అని ప్రశ్నించారు.వెంటనే డబల్ రోడ్డు నిర్మానానికి ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపించి నిధులను మంజూరు చేయించి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని చెప్పారు.ఎమ్మెల్యే వెంట వైసీపీ జిల్లా ఉపాధ్యాక్షుడు గిరి ఉన్నారు.

# కార్మికుల వేతనాల పెంపు హర్షణీయం

**– కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష**



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా గత రెండు నెలలుగా మున్సిపల్ నాన్–పిహెచ్ వర్కర్లు చేపట్టిన సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, మూడు కేటగిరిల ఉద్యోగులకు రూ.3వేల వేతనాన్ని పెంచుతూ సోమవారం జీఓనం. 124జారీ చేయడం హర్షణయమని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం శ్రీహర్ష ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం కార్మికులు ఆశించిన స్థాయిలో పెంచకపోయినప్పటికీ భవిష్యత్తులో తప్పనిసరిగా పెంచాలని కోరారు. అలాగే కార్మికుల ఇతర డిమాండ్లను సైతం ప్రభుత్వం పరిష్కరించాలని శ్రీహర్ష పేర్కొన్నారు.

# పంచాయతీలకు నిధులు విడుదల చేయండి

**– బిర్రు ప్రతాప్ రెడ్డి**



కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న బిర్రు ప్రతాప్ రెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు మండలంలోని గ్రామ పంచాయతీలకు స్టాంప్ డ్యూటీ ద్వారా రావాల్సిన నిధులు విడుదల చేయాలని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం నాయకులతో కలిసి బిర్రుప్రతాప్ రెడ్డి కలెక్టర్ రంజిత్ బాషాకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు మండలంలోని గ్రామ పంచాయతీలకు గత రెండేళ్ల నుంచి రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రావాల్సిన స్టాంపు డ్యూటీ రాలేదని, ఆ నిధులు రానందు వల్ల గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, శానిటేషన్ మొదలైనవి కల్పించక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కలెక్టర్‌కు వివరించినట్లు తెలిపారు. వెంటనే నిధులు విడుదల చేసి గ్రామీణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే పంచాయతీ అధికారి, రిజిస్ట్రేషన్ శాఖ వారిని పిలిచి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మాధవస్వామి, బాలపీర, డి లావణ్య, కె మధు, సోమేశ్వరమ్మ, సాగర్, కె. మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ స్కూల్ ఇన్‌స్ట్రక్చర్ అంశాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఇన్‌స్ట్రక్చర్ అంశాలపై సంబంధిత ప్రధానోపాధ్యాయులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఎంపిడిఓ శ్రీనివాసులు, ఎంఈఓలు ఓంకార్ యాదవ్, శ్రీధర్ బాబు, ఆర్‌డబ్ల్యుస్ ఏఈలు అవగాహన కల్పించారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తరగతి గదుల రిపేర్లు, గ్రీన్ చాక్ బోర్డులు, పెయింటింగ్ రూముల పార్టీషన్ మొదలగు విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లు హెచ్ఎంలు పరిశీలన చేసి ఎంఈఓకు వివరించగా ఎంఈఓ అప్రూవల్ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తా




జిల్లా అధికారికి వినతిపత్రం అందిస్తున్న ఆశా కార్యకర్తలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తానని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి శాంతికళ తెలిపారు. ఆశా కార్యకర్తలు సోమవారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధికారికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే దిశగా పని చేస్తామన్నారు. గ్రామాలలోని ప్రజలకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను తెలియజేసి ఆరోగ్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వై నాగప్రసాద్ బాబు, సిఓఆర్‌బిఎస్‌కె అండ్ ఎన్‌సిడి డాక్టర్ మహేశ్వర ప్రసాద్, ఐసిడిపిహెచ్ఎన్ఓ అన్నపూర్ణమ్మ, సీనియర్ అసిస్టెంట్ కుతుబుద్దీన్ డీసిఎం ప్రసాద్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎండి రఫీ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట కెజీ నుండి పిజీ వరకు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ పిడిఎస్‌యు ఆద్వర్యలలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండ విదేశీ పర్యటనలు చేయడం దారుణమన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25న విజయవాడలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించ బోతున్నామని తెలిపారు. పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు షాహీద్, జిల్లా సహాయ కార్యదర్శి సోమశేఖర్, మర్రిస్వామి, అఖీల్, పివైఎల్ జిల్లా నాయకులు నవీన్, సురేంద్ర పాల్గొన్నారు.

సూర్య



# ఆరోగ్య శాఖలో "ఖాళీల భర్తీ"కి ఫీవర్

- అరాకోర సిబ్బందితో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు
- గిరిజన గర్భవతులకు గాలిలో దీపంలా వైద్య సేవలు
- కనీస స్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు
- ఆసుపత్రులకు చేరో స్టాఫ్‌నర్స్‌ను నియమించిన జిల్లా వైద్యాధికారి

**బండి ఆత్మకూరు రూరల్ ,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలంటే అరాకోర సిబ్బందితో రోగులు భయాందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది బండి ఆత్మకూరు మండలంలో. వివరాల్లోకెళ్తే ఒకటేమో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, మరొకటి గిరిజనులకు వైద్య సేవలు అందించడానికి నారాయణపురంలో ఏర్పాటుచేసిన మరో ప్రభుత్వ ఆసుపత్రి. కానీ నేడు సిబ్బంది కొరతతో నెట్టుకొస్తున్న వైనం కనిపిస్తుంది. గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ లు , ఫార్మసిస్టులు, అటెండర్ పోస్టు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఒక వైద్యాధికారి రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాలవగా ఆయన మెడికల్ లీవ్ లో ఉన్నారు. అప్పటినుండి ఒక వైద్యాధికారితోనే ఆస్పత్రి నడుస్తుంది. ఇటీవల జరిగిన బదిలీలలో నారాయణపురం ప్రభుత్వ ఆస్పత్రికి మూడు స్టాఫ్ నర్స్ పోస్టులగాను ఒకరిని నియమించకపోవడం గమనార్హం. ఇటీవల సూర్య దినపత్రికలో ప్రభుత్వ ఆసుపత్రి లో కొరత అనే పత్రిక కారణానికి స్పందించి జిల్లా వైద్యాధికారి రెండు ప్రభుత్వ ఆసుపత్రులకు చెరొక స్టాఫ్ నర్స్‌లను నియమించారు. నారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రికి తిమ్మాపురం పిహెచ్ సి నుండి ఒక స్టాఫ్ నర్సును, బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్యామిలీ ప్లానింగ్ డిపార్ట్మెంట్ నుండి మరొక స్టాఫ్ నర్స్ ను డిప్యుటేషన్ పై బదిలీ చేశారు. కానీ స్టాఫ్ నర్స్ భర్తీతో పూర్తిస్థాయిలో మహిళలకు గర్భవతులకు వైద్య సేవలు అందేలా కనిపించడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. కనీసం ఒక ప్రభుత్వ ఆసుపత్రికి ఇద్దరు వైద్యాధికారులు ఇద్దరు స్టాఫ్ నర్సులు ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టు తప్పనిసరిగా ఉండాలని జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని గిరిజన మహిళలు గర్భవతులు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణకు వివరణ కోరగా స్టాఫ్ నర్స్ లా ఖాళీలు వాస్తవమేనని, రిక్రూట్మెంట్ ప్రాసెస్ జరుగుతుందని త్వరలోనే బండి ఆత్మకూరు మండలంలోని రెండు ప్రభుత్వ ఆసుపత్రిలకు పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి ల్యాబ్ టెక్నీషియన్ తో పాటు, నారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రికి మరో స్టాఫ్ నర్స్ తో పాటు ఫార్మసిస్టులను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



నారాయణపురం గిరిజన ప్రభుత్వ ఆసుపత్రి

## పీరుసాహెబ్ పేట సహకార సంఘం ఛైర్మెన్‌గా
# ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

- రైతన్నకి పెద్దపీట.. యువతకు ఉపాధి కల్పిస్తాం..మాండ్ర
- రైతు బాంధవుడు మాండ్ర.. కాతా రమేష్‌రెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని పీరుసాహెబ్ పేట సహకార సంఘం చైర్మన్ గా మరియు డైరెక్టర్లుగా సోమవారం ప్రమాణ స్వీకారం మాండ్ర సమక్షంలో ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వ హించారు. ఈ ప్రమాణ స్వీకారానికి కాతా రమేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు త్రీమెన్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.సహకార సంఘాలకు త్రీమెన్ కమిటీ నిర్వహించి 9 వ చైర్మన్గా వెంకటేశ్వర్ రెడ్డి డైరెక్టర్లుగా వంగాల ధనుంజయ రెడ్డి ఉభయదుల్ల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. అనంతరం నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జీ మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ రైతులకు తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. నారా చంద్రబాబు నాయుడు రైతులకు దృష్టిలో ఉంచుకొని రాయలసీమ సస్య శ్యామలం చేయ డానికి మొదటి పునాది.మిడ్తూర్‌కు 68 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్‌ను మంజూరు చేసినట్లు ప్రజలకు తెలియపరిచారు. త్వరలోనే భూమి పూజ ఎమ్మెల్యేజయసూర్యతో నిర్వహిస్తామని తెలిపారు. త్వరలోనే అలగనూరు రిజర్వాయర్ కుడా పూర్తి చేస్తా మన్నారు.సహకార సంఘాలు జిల్లాలో పిరుసాహెపేటకు మంచి పేరు ఉందని నిలబెట్టాలని మాండ్ర కోరారు వ్యవసాయ శాఖలో పని చేస్తున్న ఎంపీఈవోలకు తక్కువ జీతాలు ఉన్నందువల్ల వారి జీతభత్యాలు పెంచేందు కు సీఎం దృష్టికి తీసుకెళ్తానని సభలో హామీ ఇచ్చారు కొందరు నాయకులు మాట్లాడుతూ సొసైటీలో అవినీతి జరుగుతుందని,సొసైటీలో రైతులు లోన్ తీసుకున్న కట్టేటప్పుడు రశీదులు ఇవ్వట్లేదని మళ్లీ వచ్చే సంవత్సరానికి పాత బకాయిలు కలిపి ఇస్తున్నారని అవినీతి జరుగుతుందని పలువురు విమర్శించారు దీనిపై దృష్టి సారించాలని చైర్మన్‌కు ప్రత్యేకంగా నాయకులు విజ్ఞప్తి చేశారు. అనంతరం సోమసుందర్ రెడ్డి మాట్లాడుతూ సొసైటీలో షేర్ దనానికి కూడా వడ్డీ వచ్చేలా డైరెక్టర్ల మీటింగ్లో మాట్లాడాలని చైర్మన్ కోరారు. అనంతరం మాండ్ర శివానందరెడ్డికి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్. మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి టిడిపి సీనియర్ నాయకుడు ఖాతా రామచంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్, నందికొట్కూర్ చీఫ్ అబ్జర్వర్ దేవర్ల మురళి మిడుతూరు అబ్జర్వర్ నాగముని టిడిపి నాయకుల సురేంద్ర నాథ్ రెడ్డి వంగాల శివరామిరెడ్డిసంపంగి రవీంద్రబాబు దేవనూరు నాగేంద్ర వడ్డే జయరాముడు సోమ సుందర్ రెడ్డి, గిరీష్‌రెడ్డి, సల్కోటి గోవర్ధన్ రెడ్డి కమతం రాజశేఖర్ రెడ్డి దేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితర టిడిపి నాయకులు ,కార్యకర్తలు రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులకు న్యాయం చేస్తాం
**– అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా**



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న అడిషనల్ ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా వినతులను విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా అన్నారు. సోమవారం నగరంలోని కొత్తపేటలో టుటౌన్ పోలీస్‌స్టే షన్ పక్కనున్న ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటి ల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా ప్రజా ఫిర్యా దుల వేదిక కార్యక్రమం నిర్వహించా రు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 87ఫిర్యాదులు వచ్చాయి.

## అభివృద్ధి పనులకు భూమిపూజ



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు అర్బన్ 35, 36 వార్డులో పలు అభి వృద్ధి పనులకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సోమవారం భూమి పూజ చేశా రు. 35వ వార్డులో గని గుంతలు, కాలనీలోని డ్రైనేజీ కాలువల నిర్మా ణానికి రూ.35లక్షల నిధులతో నిర్మాణాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే నాగలాపురం గ్రామంలో రూ.20లక్షలతో కాలువల నిర్మాణాలు చేపట్టన్నుట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, మాజీ ఎంపిపి మాదేష్, వార్డు ఇంచార్జ్ తిరుమలేష్ రెడ్డి, లోకేశ్వర రెడ్డి, బీచుపల్లి, సల్కాపురం దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బాగుండాలన్నదే ఎమ్మెల్యే బుడ్డా ధ్యేయం
**– సిద్దాపురం చెరువు చిన్న తూము వద్ద ప్రత్యేక పూజలు**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రతి రైతు ఇంట సిరుల పంట కురిసి ఆనందంగా ఉండాలనే ధ్యేయంతో సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి సాగునీరందించిన ఘనత ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిదని టిడిపి మండల అధ్యక్షులు రవీంద్రబాబు అన్నారు. సోమవారం సిద్దాపురం చెరువుకు భారీ గా వరద నీరు చేరి నిండు కుండలా మారడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చిన్నతూము వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ రైతుల చిరకాల వాంచ సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఆత్మకూరు ప్రాంత రైతులకు అంకితం చేసిన ఘనత ఎమ్మెల్యే బుడ్డాదేనని అన్నారు. రైతులకు ప్రతి పంటకు సాగునీరందించి రైతుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే ఎమ్మెల్యే ధ్యేయమని అన్నారు. రైతుల పక్షాన ఎమ్మెల్యే ఉన్నారని, అన్ని వేళల రైతులకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ ఏడాది పంటలు బాగా పండి రైతులు సిరి సంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేసులకు భయపడే ప్రసక్తే లేదు.. కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు

**– ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టును ఖండిస్తునాం**
**– మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని లిక్కర్ స్కామ్ కేసులో ఇరికించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తాము కేసులకు భయపడే ప్రసక్తే లేదని భవిష్యత్తులో మూల్యం చెల్లించక తప్పదని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి కూటమి ప్రభుత్వ నేతలపై మండిపడ్డారు. సోమవారం వైయస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా శిల్పా రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది దాటిపోతున్నా కూడా రాష్ట్రంలో ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన లేదని అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కకునెట్టి కేవలం వైయస్సార్ సీపీ పార్టీ నాయకులపపై అలాగే ప్రభుత్వంలో పనిచేసిన ఉన్నతస్థాయి అధికారులైన ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ కేసులు పెట్టి జైళ్ళల్లోకి నెడుతున్నారన్నారు. లిక్కర్ కేసులో ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్టు చేసి చార్జిషీట్‌లో పేరు చేర్చడం కూటమి ప్రభుత్వ దుర్మార్గ చర్యలకు పరాకాష్ట అన్నారు. కూటమి నేతలు అసత్యపు ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. తిరుపతి అడ్డు విషయంలో చేసిన రాద్ధాంతం ప్రజలు మరిచిపోరన్నారు. ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని అనేక కథనాలను వండి వారుస్తూ ప్రజల దృష్టిని మరులుస్తున్నారని పేర్కొన్నారు. బెల్టుషాపులు నిర్వహిస్తూ తాగండి తూగండి అనే రీతిలో నేడు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారా లేదో ప్రజలకు తెలియజేయాలన్నారు. తల్లికి వందనం పథకాన్ని ఎంతవరకు అమలు చేశారు ఎంతమంది తల్లులకు వారి ఖాతాల్లో నగదును బదిలీ చేశారో చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వంలో గత ప్రభుత్వం ఇచ్చిన పథకాల కంటే ఎక్కడా కూడా ఒకరికైనా ఎక్కువ ఇచ్చిన దాఖలాలు లేవని నంద్యాలలోని వివిధ వార్డులలో ఇప్పటికి కూటమి ప్రభుత్వం హయాంలో తల్లికి వందనం పథకంలో భాగంగా ఇచ్చిన నగదు బదిలీల సంఖ్యను వివరించారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ది చెప్పి గద్దె దింపుతారని పేర్కొన్నారు. ఈసమావేశంలో వైయస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అనిల్‌అమృత్‌రాజ్, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు రమణ, కౌన్సిలర్లు విజయభాస్కర్, షాదిక్‌బాషా, జాకీర్‌హుశేన్, జలీల్, నాగరాజు, ఎర్రన్నలు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

# రాయలసీమద్రోహిగా .. జగన్ క్యాన్సర్‌గడ్డనే..!

- తగ్గెదెలే అంటున్న బివి
- లిక్కర్ స్కాంలో బిగ్‌బాస్ బయటకు వస్తారు..
- వైసిపి నాయకులు చంద్రబాబుని విమర్శించలేదా..?
- వైకాపా ఇంఛార్జ్ బుట్టారేణుక అవగాహనతో మాట్లాడాలి
- సీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన ఘనత వైకాపాదే
- నందవరంకు శాశ్వత త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతా
- రైతులకు యూరియా కష్టాలు అనేది అపోహలే..



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న బివి

**నందవరం, ( ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి) :** ఐదేళ్లు రాష్ట్రంలో పాలన కొనసాగించిన జగన్మోహన్‌రెడ్డి రాయలసీమ ప్రాంతానికి ముఖ్యంగా కర్నూలు జిలా పశ్చిమ ప్రాంతానికి చేసిన మేలు ఏమిలేనందున ఆయన సీమ ప్రాంతానికి పట్టిన క్యాన్సర్‌గడ్డనే అంటూ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి తగ్గెదెలే అంటూ మాటను వెనుతీసుకోం అనే సాంకేతాలు అందించారు. సోమవారం నందవరం పిసిసిఎస్ చైర్మన్ దర్మాపురం గాజుల గోపాల్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా విలేఖర్లతో మాట్లాడుతూ వైకాపా పాలనలో మంత్రులు రోజా, పెర్నినాని, కోడాలినాని, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ లాంటి నేతలు మాట్లాడిన మాటలు గుర్తకు తెచ్చుకుని తనకు నీతులు చెప్పాలని తెలిపారు. నాడు చంద్రబాబునాయుడు కుటుంబాన్ని ఇష్టాను సారంగా మాట్లాడితే వారు వివేకం లో మాట్లాడారా అని ఆయన ప్రశ్నించారు. బుట్టారేణుకమ్మకు కూడా తెలుసు జగన్ క్యాన్సర్‌గడ్డ లనే విషయం అన్నారు. ఇక లిక్కర్ స్కాంలో బిగ్‌బాస్ ఎవరు ఉన్నారో త్వరలోనే బయటకు వస్తుందన్నారు. నాడు బిగ్‌బాస్ కూడా ఊచలు లెక్కపెట్టక తప్పద న్నారు. ఇదే లిక్కర్ స్కాంలో మిథున్‌రెడ్డి మూ డు వేల కోట్ల స్కాంతో పట్టుబడ్డాన్నారు. నాడు చంద్రబాబుపై స్కిల్ స్కాం అంటూ జైల్లో పెట్టించలేదా అన్నారు. చట్టం తనుపనితాను చేసుకుపోతుంది కాని రాజకీయాలు ఇందు లో ఏమి లేవన్నారు. ఇక ఎమ్మిగనూరు అభివృద్ధి అంటే బివి కుటుంబానికి బ్రాండ్ అన్నారు. ఇక సాగునీటి విషయాల్లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరున నాలుగు ఉమ్మడి జిల్లాలకు తీరని అన్యాయం చేసిన వ్యక్తి జగన్ కాదా అన్నారు. ఆదోని డివిజన్‌లో వేదావతి, గుండ్రేవుల,ఆర్‌డిఎస్, గాజులదిన్నె ప్రాజెక్టులను ఎందుకు ముందుకు తీసుకుపోలేదని విమర్శించారు. ఎఐబి ద్వారా గాజులదిన్నె ప్రాజెక్టు నుండి ఎమ్మిగనూరు పట్టణానికి కా కుండా నందవరం మండలంలో గ్రామగ్రా మానికి తాగునీటి కష్టాలు తీరుస్తాం అన్నారు. వైకాపా హాయాంలో ఎఐబి ద్వారా ఎక్కడ పనులు ముందుకు పోలేదన్నారు. మండల కేంద్రం నందవరంకు తాగునీటి సమస్య లేకుండా చెయ్యడం నాముందున్న ప్రదాన కర్తవ్యం అన్నారు. ఇక తన తండ్రి బివి మోహన్‌రెడ్డి కల సకారం కాబోతుందని 20 కోట్ల రూ పాయలతో మంత్రాలయం- కర్నూలు రైల్వేలైన్‌కు కూటమి ప్రభుత్వం సర్వే పనులకు నిధులు కేటాయించిన విషయం గుర్తుచేశారు. ప్రభుత్వ వైద్యశాలలో గుత్తేదారులకు సూచించాం అన్ని వసతులను, పెండింగ్ పనులను త్వరగా పూర్తి చెయ్యాలని చెప్పడం జరిగిందన్నారు. ఇకపోతే సహకార సంఘాలద్వారా రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తున్నాం కావున రైతులు అవసరాల మేరకు యూరియాను తీసుకెళ్లాలని సూచించారు. అపోహలను నమ్మకుండా రైతులకు ఎప్పటికి కొరతలేకుండా యూరి యాను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కాశీంవలి, మాజీ జెడ్‌పిటిసి ముగతి ఈరన్నగౌడు, పార్టీ సీనియర్ నాయకులు నాగరాజుగౌడు, పిసిసిఎస్ చైర్మన్ గాజుల గోపాల్, గోవర్ధనరెడ్డి,ఎన్ నారాయణరెడ్డి, మార్కెట్యార్డు డైరెక్టర్ కరణం సుధీర్, పిసిసిఎస్ వైస్‌చైర్మన్ టి మహేష్ , డైరెక్టర్ దేవెళ్ల బీమశేఖర్, డీలర్ లచ్చప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువలకు నీరు విడుదల



**హొళగుంద,మేజర్‌న్యూస్ః** డిస్ట్రిబ్యూటరీ ద్వార పంట కాలువలకు సోమవారం నీరు విడుదల చేశారు.పెద్దహరివారణం సెక్షన్ 68వ డిపి వైస్ ఛైర్మన్ కురువ వీరనాగప్ప,ఎండిహళ్లి గ్రామ సర్పంచ్ సుధాకర్,మెంబర్లు వీరభద్రయ్యస్వామి, తాలారి చంద్రన్న ఆధ్వర్యంలో డిపికి గంగామాతకు పూజలను చేసి పంట కాలువకు నీటిని విడుదల చేశారు.డిపి ద్వార ఎండిహళ్లి,ఇంగళదహల్,చిన్నగోనేహల్ గ్రామాల ఆయకట్టు భూములకు నీటిని పారిస్తున్నట్లు వారు తెలిపారు.సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతు గతంలో ఎన్నడు లేని విధంగా రైతులకు జూలై నెలలో పంట కాలువకు నీటిని అందించడం సంతోషించదగ్గ విషయమన్నారు.తెలుగుదేశం హయాంలోనే రైతులకు మేలు జరగుతుందని చెప్పారు.కార్యక్రమంలో తెలుగు యువత మండల కన్వినర్ కురువ నాగరాజు,నాయకులు శరణప్ప,రైతులు కొండయ్య,అశోక్,నర్సప్ప,మూకన్న,ప్రభాకర్, చాకలిరంగప్ప పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ సైపుల్లా, మేఘనాథ్‌రెడ్డి ఎన్నిక




**ఆదోని, మేజర్ న్యూస్ :** రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ సైపుల్లా, మేఘనాథ్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జూబ్లీ హాలులో రోటరీ క్లబ్ సమావేశం రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నామిని త్రివిక్రమ్ జోషి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ సత్తార్ హాజీ ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతి ప్రజల్వన చేశారు. రోటరీ క్లబ్ ఆదోని నూతన అధ్యక్ష, డాక్టర్ సైపుల్లా, మేఘనాథ్‌రెడ్డి, ట్రెజరర్ షణ్ముఖతోపాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ త్రివిక్రమ్ జోషి మాట్లాడుతూ, ప్రపంచంలో పోలియో మహమ్మారిని అంతమొందించడంలో రోటరీ సేవలను ఎనలేనివన్నారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతోపాటు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు జోనల్ స్థాయి క్రీడాపోటీలు, ఉచిత కంటి ఆపరేషన్లు, దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, చెట్లు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్‌సభ్యులు జీవన్‌సింగ్, డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ మల్లికార్జునరెడ్డి, ప్రశాంత్‌గాంధీ, భరత్‌షా, సునీల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాచోటి సుబ్బయ్య, వినోద్‌జైన్, వికాస్ జైన్, పద్మనాభయ్యశెట్టి, సోమశేఖర్‌రెడ్డి, సాబీర్, అహ్మద్, అమీత్ గాంధీ, హితేష్, విట్టా రాజేష్, హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి



అర్జీదారుల సమస్యలు వింటున్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజల అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపకుండా మెరుగైన రీతిలో నాణ్యతగా పరిష్కరించి అర్జీదారులు సంతృప్తి చెందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్వో రామునాయక్‌లు అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పరిష్కా ర వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నాణ్యతతో మెరుగైన రీతిలో పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు. ఆర్డీవోలు ప్రతిరోజు తహశీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అర్జీలు బియాండ్ ఎస్‌ఎల్‌ఏ వెళ్లకుండా పరిష్కరించేలా చూడాలన్నారు. 168 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

**సంక్షేమ గృహాలలో పక్కాగా పారిశుధ్యం ఉండాలి :** జిల్లాలోని సంక్షేమ గృహాలలో పక్కాగా పారిశుధ్యం నిర్వహణ ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో ఎరువుల అందుబాటు, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, పి4 పథకం, వర్షాలు, తల్లికి వందనం, సూర్యఘర్, కుక్కకాటు, డెంగ్యూ, డయేరియా, నీటి కాలు ష్యం నివారణ, తదితర అంశాలలో అధికా రులకు కలెక్టర్ సూచనలు జారీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యటిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో కలిసి వసతి గృహాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వసతి గృహాల్లో విద్యార్థినిలు పొందుతున్న సౌకర్యాలపై తనిఖీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఏదేని శాఖ కు సంబంధించి అక్రమ నిర్మాణాలు ఉంటే వాటిని తొలగించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పి4 సభలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో వాతావరణ శాఖ సూచనల మేరకు మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మట్టి గృహాలకు వీఆర్వోల ద్వారా నోటీసులు అందజేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సు కోసం తల్లికి వందనం కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. అర్హులైన వారికి సదరు నగదు జమకావడం లేదని ప్రజాప్రతినిధులు దగ్గరకు వెళ్లడం జరుగు తోందన్నారు. జిల్లాలో అధిక మోతాదులో ఎరువుల వినియోగం ద్వారా భూసారం తగ్గిపోతుంది అందుకు ప్రత్యామ్నాయంగా పచ్చిరొట్టే పైర్ల వినియోగం ద్వారా భూసారం పెరిగి ఎరువులు కొనుగోలు ఖర్చు తగ్గుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఆటల్ ఇన్‌క్యూబేషన్ సెంటర్‌తో అవగాహన ఒప్పందం



ఒప్పంద పత్రాలను అందుకుంటున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో సోమవారం ఆటల్ ఇన్‌క్యూబేషన్ సెంటర్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు రామకృష్ణా కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ హేమంత్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల్ ఇన్‌క్యూబేషన్ సెంటర్ యొక్క పరిచయంతో ప్రారంభమైందని, అటల్ ఇన్‌క్యూబేషన్ సెంటర్ ఎస్ఆర్‌కేడీసీ సహకారంతో జరిగే కార్యకలాపాలను వారు వివరించారు. విద్యార్థులు సృజనాత్మకత, వినూత్నతను కలిగి ఉండాలని, వారి ఆలోచనలను ఎస్ఆర్‌కేడీసీ ఇన్‌క్యూబేషన్ సెంటర్ వాస్తవంగా మార్చేందుకు సహాయపడుతుందని అన్నారు. కళాశాల విద్యార్థులకు అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని వారు తెలిపారు. అటల్ ఇన్‌క్యూబేషన్ సెంటర్ సీఈవో మౌళి మాట్లాడుతూ ఇది ఎస్ఆర్‌కేడీసీ మూడోసారి ఎంవోయు కుదుర్చుకోవడం అని తెలిపారు. ఇన్‌క్యూబేషన్ అంటే ఏమిటో,ఆలోచన ఏలా ఉత్పన్నమవుతుంది, సమస్యలను ఏలా పరిష్కరించాలో, తదితర అంశాలపై వివరించారు. అనంతరం ప్రతిభావంతులను వారు ఘనంగా సత్కరించారు.

# ఆధునిక దంత చికిత్స పద్ధతుల పై అవగాహన సదస్సు

**కర్నూలు, మేజర్ న్యూస్:** అత్యాధునిక దంత చికిత్స విధానాలపై.. కర్నూలు జిల్లా డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ (డీఎస్ఏ) వైద్యులు మరియు కర్నూలు కిమ్స్ హాస్పిటల్ వైద్యులు సంయుక్తంగా కలిసి స్థానిక 'హొటల్ ప్రైమ్ ల్యాండ్'లో ఆదివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పంటి జబ్బులు, గుండె జబ్బులు, ఈఎన్టీ జబ్బులలో ఆయా డాక్టర్లు అనుసరించాల్సిన వైద్య విధానాలు వంటి అంశాలపై వారు నివృత్తి చేసుకున్నారు. ట్రైజెమినల్ న్యూరల్జియా వ్యాధిని గుర్తించడం, దాని చికిత్స విధానాల గురించి కిమ్స్ న్యూరో సర్జన్ డాక్టర్ సుమంత్ కుమార్ తెలియజేశారు. గుండె జబ్బులు మరియు ఈఎన్టీ జబ్బులు అలాగే దంత సమస్యలు



ఇలా ఒకటికి ఒకటి అనుసంధానంగా చేయవలసిన చికిత్స పద్ధతులు ఉంటాయని కార్డియాలజీ డాక్టర్ నాగేంద్రప్రసాద్ తోట, ఈఎన్టీ సర్జన్ డాక్టర్ వెంకటేశ్వర్లు వివరించారు. ఈ సమావేశంలో డీఎస్ఏ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేష్, డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి, కర్నూలు డీఎస్ఏ ఇంచార్జ్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ సోహైల్, డాక్టర్ పశుపతి అలాగే కర్నూలు జిల్లాకు చెందిన డెంటల్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరాకు అంతరాయం

**– నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్**



పగిలిపోయిన పైప్‌లైన్‌ను పరిశీలిస్తున్న కమీషనర్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మునగాలపాడు సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్ నుండి అశోక్ నగర్ ఫిల్టర్ బెడ్స్‌కు వచ్చే పైప్‌లైన్ సోమవారం లీక్ కావడం వల్ల బుధ,గురువారాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. దీనిని ప్రజలు గుర్తించి ఈ అంతరాయాన్ని ప్రజలు గుర్తించి నగరపాలక సంస్థ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. శుక్రవారం నుండి యధావిధిగా నీటి సరఫరా కొనసాగుతుందన్నారు.

సూర్య www.suryaa.com



# గురుకుల కళాశాలకు అదనపు గదులు కేటాయించాలి

- వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని వినతి
- మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టాలి
- త్వరలో గదుల నిర్మాణం చేపడతాం.. మంత్రి
- సాంఘిక సంక్షేమ మంత్రికి వినతి పత్రం అందజేత..

**నందికొట్కూర్ రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న గురుకుల కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు అదనపు గదులు మరుగుదొడ్లు మరియు వాటర్ ప్లాంట్ కు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి వినతి పత్రం అందజేసినట్లు తల్లిదండ్రులు నల్లమల్ల స్వాములు,వాడాలశేషు తెలిపారు. సోమవారం కొత్తపల్లె మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో సుపరిపాల నలో తొలి అడుగు కార్యక్రమంలో పర్యటి స్తున్న మంత్రిని గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో గురుకుల కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని,అంతేగాక దేశవ్యాప్తంగా నిర్వహించే జేఈఈ మెయిన్స్, నీట్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న చిన్నటేకూరు బాలుర గురుకుల కళాశాల విద్యార్థులకు అదనపు గదులు, మరుగుదొడ్లు ,వాటర్ ప్లాంట్ మరియు సరైన మౌలిక వసతి,సదుపాయాలు లేక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన మంత్రిడోలబాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పాణ్యం శాసనసభ సభ్యురాలు గౌరు చరిత అదనపు గదుల నిర్మాణం కోసం తమకు లెటర్ ఇచ్చారని త్వరలో యుద్ధ ప్రాతిపదికన గదుల నిర్మాణం చేపడతామ న్నారు. జిల్లాలో బాలుర, బాలికల వసతి గృహాల్లో 9 కోట్ల 50 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలో,వసతి గృహాలలో సన్న బియ్యంతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని తల్లిదండ్రులకు మంత్రి తెలిపారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

**జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు తల్లిదండ్రుల వినతి**



**వెల్దుర్తి మేజర్ న్యూస్:** వెల్దుర్తి పట్టణం నుండి క్రిష్ణగిరిమోడల్‌స్కూల్‌కి విద్యార్థిని, విద్యార్థులు ఆటోల ద్వారా 120 నుండి 150 మంది దాక విద్యార్థిని విద్యార్థులు 6 ఆటోల ద్వారా క్రిష్ణగిరి నందుగల మోడల్ స్కూల్ కు తీవ్ర ఇబ్బందులతో రోజు వెళ్తున్నారని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టరేట్‌లో కలెక్టర్ పి. రంజిత్‌భాషకు వినతిపత్రం అందించినట్లు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ వర్షాకాలంలోనూ ఆటోలపై విద్యార్థినీ విద్యార్థుల పుస్తకాల బ్యాగులు తడవడం మరియు చెరుకులపాడు దగ్గర హంద్రీ నదికి నీరు రావడం వల్ల పాఠశాలకు హాజరు కాలేకపోవడం, ఒక్కొక్కసారి సరైన టైంకు క్లాసులకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఉన్నట్లు పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరలనుండి బస్సులేకఆటోల ద్వారానే వెళ్తున్నారని, విద్యార్థిని విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వెల్దుర్తి నుండి క్రిష్ణగిరి మోడల్ స్కూల్ వరకు ఏపీఎస్‌ఆర్టీసీ ద్వారా బస్సు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషకి వినతి పత్రం అందజేశారు. బస్సు సౌకర్యం కల్పించేటట్లు ఏపీఎస్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ అధికారికి తెలియ పరిచినట్లు సమాచారం. డోన్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శశి కుమార్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# నకిలీ పట్టాదారు పాసుబుక్కుల తయారీ ముఠా అరెస్టు

(మొదటిపేజి తరువాయి..)

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆళ్ళగడ్డ డీఎస్పీ ప్రమోద్ పర్యవేక్షణలో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 12 నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలను, 5 టైటిల్ లీడ్స్ స్వాధీనం చేసుకొని ముద్దాయిలైన సంజామలకు చెందిన సాయబోయిన ఉపేంద్ర, సంజామలకు చెందిన ఈపూరి వరప్రసాద్, గడివేములకు చెందిన దూదేకుల మహమ్మద్ రఫీలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. 2023 సంవత్సరం సంజామల మండల తహసీల్దార్ మల్లికార్జున రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంజామల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. సంజామల మండల తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న బషీర్ అహమ్మద్, సంజామలకు చెందిన ఉపేంద్రలు నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలు తయారు చేసి లేని భూమి ఉన్నట్లుగా పేరుసోముల, గిద్దలూరు, ఆర్ లింగందిన్నె, ముదిగేడు ప్రాంతాలలో కొత్త సర్వేనంబర్లు సృష్టించి 55 మందికి నకిలీ పాసుపుస్తకాలు ఇచ్చి ఆన్‌లైన్ కూడా చేయడం జరిగిందని అన్నారు. ఒక్కోక్కరికి 5 ఎకరాల చొప్పున రాసి ప్రజల వద్ద నుంచి ఒక్కోక్క పాసుపుస్తకానికి రూ.30 వేలు నగదును వసూళ్లు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వీరిలో సుమారు 49 మంది వేర్వేరు బ్యాంకులలో లోన్ కూడా రూ.80 లక్షల మేరకు తీసుకున్నట్లు వెల్లడైందని అన్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఇంకా కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. ఉపేంద్రకు బషీర్ అహమ్మద్‌కు తెలిసిన సంజామల గ్రామానికి చెందిన ఈపూరి వరప్రసాద్, గడివేములకు చెందిన దూదేకుల మహ్మద్ రఫీ, దూదేకుల పెద్ద జమాల్ బాష, కర్నూలు టౌన్‌కు చెందిన అబ్దుల్ సత్తార్, కంపమళ్లకు చెందిన వరప్రసాద్‌లు అమాయకులను ఎన్నుకొని వారికి నిజం చెప్పకుండా లేని భూమిని ఉన్నదిగా చెప్పి ఈ నకిలీ పాసుపుస్తకాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే 2018లో అప్పటి తహసీల్దార్ ఎలిజబెత్ ఆన్‌లైన్‌కు అప్రూవల్ చేసిందని అన్నారు. 06 సర్వే నంబర్లు సృష్టించి 321.83 ఎకరాలు లేని భూమిని ఉన్నదిగా చూపించి 67 మందికి ఆన్‌లైన్ చేశారని అన్నారు. ఇందులో 55 మందికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారని, వీరి వద్ద నుంచి మొత్తం 12 పాసుపుస్తకాలు, అందులో 5 టైటిల్ లీడ్స్‌ను స్వాధీనం చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ పాసుపుస్తకాలు తీసుకున్న వారందరూ సంజామల, కోవెలకుంట్ల, గడివేముల, నందకొట్కూరు, కర్నూలు జిల్లాకు చెందిన వారుగా తేలిందని, ప్రభుత్వ సొమ్ము లోన్‌గా తీసుకున్న వారందరూ లోన్లు తిరిగి కట్టాలని, లేకపోతే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు.

# కర్నూలు – విజయవాడకు ప్రతి రోజు విమాన సర్వీస్

**– ఓర్వకల్లు విమానాశ్రయంకు త్వరలోనే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు**

**– ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**

ఉమ్మడి జిల్లా కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి రాష్ట్ర రాజధాని విజయవాడ (అమరావతి)కి ప్రతి రోజు విమాన సర్వీస్ నడపాలని కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కోరారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడును ఎంపీ శబరి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయలసీమ ప్రజల ఆకాంక్ష మేరకు దేశంలోనే బ్రిటీష్ పాలకులపై తిరుగుబాటు నాయకుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును ఉమ్మడి కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు పెట్టాలని అన్నారు. అలాగే నైట్ ల్యాండింగ్ సదుపాయం కల్పించాలని, ఓర్వకల్లు నుంచి విజయవాడకు ప్రతి రోజు విమాన సర్వీస్ నడపాలని అన్నారు. విజయవాడ విమానానికి ప్రయాణీకులకు అనువుగా సమయాలలో మార్పు చేయాలని అన్నారు. కొత్త మార్గం చెన్నై –తిరుపతి – ఓర్వకల్లుకు సోమవారం నుంచి శుక్రవారం వరకు చెన్నై విమాన సర్వీస్ కొనసాగించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కోరారు. తమ వినతులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో వీటిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ శబరి తెలిపారు.

# భౌతిక దేహానికి నివాళులు

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు జనార్ధన్‌రెడ్డితల్లి తూర్పు వసుంధర అనారోగ్యంతో కర్నూల్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ సోమవారం మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డితో గుంటుపల్లి గ్రామానికి చేరుకొని తూర్పు వసుంధర భౌతికదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



# ఓర్వలేక అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం సరికాదు

**వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ ,మండల అధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డి**



**తుగ్గలి ,మేజర్‌న్యూస్ :**కూటమిప్రభుత్వంవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను టార్గెట్ గా చేసుకొని కక్ష సాధింపుకు గురి చేస్తుందని వైఎస్‌ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ వైసిపి మండల అధ్యక్షులు అట్లా గోపాల్‌రెడ్డివిమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూమాజీమంత్రి పెద్దిరె డ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్సీపీని ఇబ్బంది పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్షమన్నారు. రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్టు, లేని లిక్కర్ స్కామ్ను సృష్టించి అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. ఆ ప్రక్రియలో అంతులేని దారుణ వేధింపులు గురి చేస్తున్నారన్నారు. ఇది ఇంకా కొనసాగితే ఏ మాత్రం సహించబోము అని హెచ్చరించారు. ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడదామని తెలిపారు. అధికారం శాశ్వతం కాదు, అధికారులు శాశ్వతం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం లో నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేదానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అండగా ఉంటారని తెలిపారు. అనవసరమైన కేసులుపెట్టిమానసికంగాఇబ్బందిపెట్టాలనిచూడడంసరైనదికాదని విమర్శించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే పిజిఆర్ఎస్ లక్ష్యం-మండల తహశీల్దార్



ప్రజలనుండి వినతులను స్వీకరిస్తున్న తహశీల్దార్ వెంకటలక్ష్మీ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారమే పిజిఆర్ఎస్ లక్ష్యమని తహశీల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. సోమవారం మండలంలో మండల అధికారులు ఇటు తహశీల్దార్, అటు ఎంపీడీఓ ప్రభుత్వ కార్యాలయాలలో పిజిఆర్ఎస్ నిర్వహించి ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా మండల తహశీల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించి సి. బెళగల్,కంబదహాల్,బ్రాహ్మణదొడ్డి, పోలకల్ గ్రామాల రైతులు భూ సమస్యలపై రెండు ఆన్లైన్ ఎంట్రీ, ఒక్కటి స్విఫ్ట్ కాగా మరొక్కటి ఆన్లైన్ సబ్ డివిజన్ కొరకు దరఖాస్తులు సమర్పించారని,వాటిని సత్వరమే పరిష్కరిస్తామని మండల తహశీల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. రెవెన్యూ అధికారులు, అటు మండల పరిషత్ అధికారులు,శిశు సంక్షేమ,ఆర్డబ్లీఎస్,విద్యా అధికారులు తప్ప వివిధ అధికారులు గైర్హాజరయ్యారు.

# సైబర్ నేరాలపై అవగాహన అవసరం ..పట్టణ సీఐ యుగంధర్





**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు ప్రతి ఒక్కరికి సైబర్ నేరాలపై అవగాహన అవసరమని పట్టణ సీఐ యుగంధర్ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాల ఆవరణంలో కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత, మత్తు పదార్థాల మరియు పొగాకు ఉత్పత్తుల వల్ల నష్టాలు, సైబర్ నేరాలు, శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జయప్ప తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులను కించపరిన జేసీ ప్రభాకర్‌రెడ్డి పై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మురళినాయుడు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** తాడిపత్రి మున్సిపల్ చైర్మెన్ జేసీ దివాకర్ రెడ్డి వాల్మీకివర్గానికి కించపరిచే విధంగ మాట్లాడారని ఆయన పై సీఎం చంద్రబాబునాయుడు తక్షణం చర్యలు తీసుకొని పార్టీనుంచి సస్పెండ్ చేయాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ బీసీ సెల్ తాలుకా అధ్యక్షుడు మురళినాయుడు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దొరబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ వాల్మీకి వర్గాన్ని ఆయన కించపరిచే విధంగా మాట్లాడాడని ఆయన పై టీడీపీ పార్టీ చర్యలు తీసుకోక పోతే టీడీపీ పార్టీకి వాల్మీకి వర్గం పై గౌరవం లేదనే సంకేతాలు ప్రజలు భావిస్తారని అన్నారు. టీడీపీ పార్టీ దివాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోక పోతే వాల్మీకి వర్గాలను సమీకరించి తాడిపత్రి పోలీస్ స్టేషన్ను ముట్టడిస్తా మని వారు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో అన్నివర్గాలకు సమాన గౌరవం ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చికెన్రాజ, కాజ, కల్లపారి రఘు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఐ యాప్ లో మద్యం షాపులు విజిట్ చేయాలి



మాట్లాడుతున్న ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్

**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్ :** ఎక్సైజ్‌ఐయాప్‌లో మద్యం షాపులు విజిట్ చేయాలని కర్నూలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయాన్ని కర్నూలు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న అన్ని కేసులలో విచారణ పూర్తి చేసి త్వరితగతన కేసులను పరిష్కరించా లని సీఐ విజయకుమార్‌ను ఆదేశించారు. ఎక్సైజ్ యాప్‌లో ఉన్న మద్యం దుకాణాలను అన్ని విజిట్ చేయాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని ఆదేశించారు.

# ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు

**వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ బాషా**



**వెల్దుర్తి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణములోని ఎరువులు దుకాణాలను సోమవారం ఆకస్మిక తనిఖీ చేసిన మండల వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాలలోని రిజిస్టర్లను,ఎరువులను నిల్వఉంచిన గోడౌన్ లలో తనిఖీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, శ్రీ సాయి రంగా భరత్ ఫర్టిలైజర్స్, ధరణి ఫర్టిలైజర్స్, రేణుకా ఎల్లమ్మ ఆగ్రో ఎంటర్ప్రైజెస్, ధనలక్ష్మి ఫర్టిలైజర్స్ మరియు రేణుకా మాత ఆగ్రో ఏజెన్సీస్ ఎరువుల దుకాణములలో స్టాకు రిజిస్టరుకు మరియు ఈ పాస్ మిషన్ భౌతిక నిల్వల స్వల్ప వ్యత్యాసం ఉండడం వల్ల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణము నందు 142 బస్తాల కాంప్లెక్స్ ఎరువులను తగిన పత్రాలు చూపే వరకు తాత్కాలికంగా క్రయా విక్రయాలు నిలుపుదల చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.డీలర్లు రోజు వారీగా స్టాకు బోర్డులు మరియు స్టాకు రిజిస్టర్లను విధిగా నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను తప్పనిసరిగా ఈ పాస్ మిషన్ల ద్వారా మాత్రమే రైతులకు క్రయవిక్రయాలు జరపాలని తెలిపారు. అనుమతి లేని ఎరువులు, రైతులకు అమ్మితే అట్టి వారి పై చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ మించి రైతులకు ఎరువులు విక్రయించరాదని ఆదేశించారు.

# పంటల సాగుకు ముందు మట్టి నమూనా పరీక్షలు చేయాలి



సమావేశం లో మాట్లాడుతున్న ఏడిఏ చెన్నయ్య

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** రైతులు పంటలు సాగు చేసే ముందు తప్పనిసరిగా మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వనరుల కేంద్రం (నంద్యాల)ఏ డి ఏ చెన్నయ్యరైతులకు సూచించారు .సోమవారం మండల కేంద్రమైన దొర్నిపాడు మండల వ్యవసాయ కార్యాలయం నందు ఏఓకే.వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన రైతులకు ఖరీఫ్‌సీజన్లో సాగు చేసే పంటలు వాటి యాజమాన్య పద్ధతులపై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా, ఏడిఏ చెన్నయ్య మాట్లాడుతూ రైతులు పంటలు వేసే ముందు మట్టి నమూనా పరీక్షలు చేయించుకొని వాటి ఫలితాల ఆధారంగా ఏపంటలు వేయాలి, ఎరువులు ఎంత మోతదులో ఉపయోగించాలో తెలుసుకోవచ్చని తెలిపారు రైతులకు యూరియ కొరత ఏర్పడకుండా నానో యూరియ నానో డిఏపిలను ఉపయోగించుకోవాలని తెలిపారు. జిల్లా వనరులకేంద్రం (నంద్యాల )ఏ డి ఏ చెన్నయ్య, ఏ ఓ కే వెంకటేశ్వరరెడ్డి మండల వ్యవసాయ అధికారిని వి ప్రమీల వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# విచారణకు హాజరైన కాటసాని ఓబుల్ రెడ్డి

**డోన్,మేజర్ న్యూస్ :** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు,వైసీపీ యువనేత కాటసాని ఓబుల్ రెడ్డి ఓ కేసు విచారణ నిమిత్తం సోమవారం డోన్ డిఎస్పీ శ్రీనివాసులు ముందు హాజరయ్యారు.ఆ మేరకు డిఎస్పీ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం మే నెలలో బనగానపల్లె పట్టణంలోని మార్కెట్ దగ్గర జరిగిన ఓ ఘటనకు సంబంధించిన కేసు విషయంలో విచారణ హాజరుకావాలని నోటీసులు అందజేయగా కాటసాని ఓబుల్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించి అడ్వకేట్ సమక్షంలో విచారణ చేపట్టాలని ఉత్తర్వులు తీసుకురావడంతో అడ్వకేట్ సమక్షంలో విచారణ జరిపి వాంగ్మూలం రికార్డు చేసినట్లు డిఎస్పి శ్రీనివాస్ తెలిపారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన వ్యాయామ ఉపాధ్యాయులు

**క్రీడల పట్ల ఆసక్తి కనపరచాలని డీఈఓ కి వినతి**



**తుగ్గలి,మేజర్‌న్యూస్ :**కర్నూలుజిల్లా విద్యాధికారి శ్యామ్యూల్ పాల్‌ను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘము అధ్యక్షులు జోసెఫ్ లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి చందు నాయక్ సోమవారం డీఈవో కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సమస్యల గురించి విద్యార్థుల క్రీడా పోటీల గురించి డిఇఓ తో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ విద్యార్థిల క్రీడల పట్ల విద్యాధికారిప్రత్యేకచొరవ చూపాలని కోరినట్లు తెలిపారు.విద్యార్థులు క్రీడలు పట్ల పూర్తిగా ఆసక్తి కనపరుస్తున్నారని అటువంటివారికితగిన ప్రోత్సాహం ఇవ్వాలని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం డిఈఓ దృష్టికి తీసుకొచ్చింది. దీనికి డీఈవో శ్యాముల్‌పాల్‌సాను కూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు అస్లాం పాల్గొన్నారు.

## అంగన్వాడీ లబ్ధిదారులకు ఫేస్ యాప్‌లను రద్దు చేయాలి

**ఆదోని, మేజర్ న్యూస్ :** అంగన్వాడి లబ్దిదారులకు ఫేస్ యాప్‌లను రద్దు చేయాలని సీఐటీయు అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పి.ఎస్ గోపాల్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంగన్వాడి వర్కర్లు రాష్ట్ర కమిటీ మేరకు స్థానిక ప్రాజెక్టు కార్యాలయం వద్ద సీఐటీయు ఆద్వర్యంలో అంగన్‌వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు వరలక్ష్మి, సరోజ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంగన్‌వాడి లబ్దిదారులకు ఫేస్ యాప్‌ల ద్వారా సరుకులు ఇవ్వాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌యాప్‌ను కొత్తగా తీసుకొని రావడం వలన అంగన్వాడీలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నోడల్ అధికారిణి భార్గవికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ లీడర్లు సోమక్క, రిజ్వానా, లలిత, రేణుక, లక్ష్మీదేవి, గీత , అరుణ, లలిత, రాజేశ్వరి, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

# బాలింతలకు పౌష్టికాహారం ఇవ్వని అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలి

**అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలని బాలింత డిమాండ్**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** చిన్నమరివీడు గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ గర్భవతి,బాలింతలకుపౌష్టికాహారం ఇవ్వకుండా వేదిస్తున్నారని, చిన్నమరివీడు గ్రామాలనికి చెందిన బాలింత బండారు తేజ, ఆమె తల్లిదండ్రులు సుశాంతు, బతకమ్మ ఆరోపించారు.సోమవారంఎంపీడీవో కార్యాలయం ఎదుట బాలింత బండారు తేజ తన 23 రోజుల చిన్నారి, తన తల్లిదండ్రులతో కలిసి నిరసన తెలిపారు. ఎంపీడీవో మణి మంజరికి తమ గోడును వివరించారు. చిన్నమరివీడు గ్రామానికి చెందిన బండారు తేజను పెసలదిన్నె గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేశారు. బండారు తేజ గర్భవతి కావడంతో ప్రసవం కోసం పుట్టిన్నిళ్లు అయిన చిన్నమరివీడులోని తన తల్లిదండ్రుల ఇంటి కి 8వ నెల గర్భవతి ఉన్న సమయంలో వచ్చింది. గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో పేర్లును నమోదు చేసుకొని పౌష్టికాహార అందజేస్తారు. అయితే ఆ గ్రామానికి చెందిన అంగ న్వాడీ టీచర్, గర్భవతి బండారు తేజ పేరు ను నమోదు చేసుకొని గర్భవతి ఉన్నప్పటి నుంచి ప్రతి నెల వేలి గుర్తువేయించుకొని పౌష్టికాహారం మాత్రం ఇవ్వడంలేదు.మాకు పౌష్టికాహారం ఇవ్వాలి కదా అని అడిగితే ఇచ్చేది లేదు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని అంగన్వాడీ టీచర్ దురుసుగా మాట్లాడుతుందని ప్రసవం జరిగిన తరువాత కూడా పౌష్టికాహారం ఇవ్వక పోవడంతో టీచర్ పై తగు చర్యలు తీసుకోవాలని వారు ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఇందుకు స్పందించిన ఎంపీడీవో అంగన్వాడీ టీచర్తో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామన్నారు.



ఎంపీడీవోకు తమ సమస్యను వివరిస్తున్న బాలింత

# నకిలీ ఆర్‌సిలు తయారు చేస్తున్న ముఠా అరెస్టు

(మొదటి పేజి తరువాయి)

షేక్ షాఫీర్, డి సుధీర్ బాబు, కర్నూలుకు చెందిన పెనుగొండ సూరప్పలు కలిసి ఒక ముఠాగా ఏర్పడి జిల్లాలోనే కాకుండ వివిధ రాష్ట్రాల్లో ఆర్టీఓ బ్రోకర్ల ద్వారా అమాయక ప్రజలకు నకిలీ ఆర్‌సిలతో పాటు పోలీసు ఎన్‌ఓసి సర్టిఫికేట్లు, ఐటిఐ సర్టిఫికేట్లు తయారు చేసి విక్రయించే ముఠాను గుర్తించి సోమవారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నంద్యాల చెక్‌పోస్టు వద్దనున్న మధులోక్ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి రెండు కార్లు, 18 నకిలీ ట్రేడ్ ఐటిఐ సర్టిఫికేట్లు, రెండు డూప్లికేట్‌ఆర్‌సిలు,12,500ల దొంగనోట్లు, ఒక ల్యాప్‌టాప్, సిపియు, కార్డు ప్రింటింగ్ మిషన్, 310 నకిలీ ప్రింటింగ్ కార్డులు, నకిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు, 150పివిసి చిప్ కార్డ్స్, ఇతర రాష్ట్రాలకు చెందిన 220 డూప్లికేట్ ఆర్‌సి కార్డులు, 2 హార్డ్ డిస్కులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసును చేధించేందుకు మొదటగా 22-05-2025న గూడూరు మండలానికి చెందిన తెలుగు చంద్రకుమార్ చికిత్స కొరకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తన బైక్ ఏపి40డిఎం 5620పై వచ్చి పార్కింగ్‌లో పెట్టి ఉంచగా మోటార్ సైకిల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత నెల 18న కేసు నమోదు చేసి ఈ నెల 14న షేక్ బాబా ఫక్రుద్దీన్, షాకీర్ బాషా, షేక్ దాదాపీరాఅనే వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 23మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని ఆ కేసులో పరారీలో ఉన్న నంద్యాలకు చెందిన షాఫీర్, సుభాన్‌లను పట్టుకునేందుకు డిఎస్పీ బాబు ప్రసాద్ ఆద్వర్యంలో టీంను ఏర్పాటు చేయగా సదరు ముద్దాయిలు పట్టుబడ్డారని అందులో షేక్ షాఫీర్ అనే ముద్దాయి డి సుధీర్ బాబుకు 150డూప్లికేట్ ఆర్‌సిలు, పోలీస్ ఎన్‌ఓసిలు చేసి ఇచ్చాడని తేలిందన్నారు. ముద్దాయి అయిన పెనుగొండ సూరప్ప డోన్ ఐటిఐ కాలేజీలో పనిచేస్తూ సుమారు 500ఫేక్ ట్రేడ్ ఐటిఐ సర్టిఫికేట్లను షేక్ షాఫీర్ బాషా ద్వారా చేయించుకున్నాడని తెలిపారు. అంతేకాకుండా షేక్ షాఫీర్ బాషా, షేక్ సుభాన్‌లు ఫేస్ బుక్‌లో కూడా పివిసి చిప్ కార్డ్స్ అవేలబుల్ అని యాడ్ ఇచ్చి ఇండియాలోని ఏపి, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ, మహారాష్ట్ర, పుదుచ్చేరి, హిమాచల ప్రదేశ్, పంజాబ్, ఒరిస్సా, గుజరాత్ వాళ్లు షాఫీర్ వాట్సప్ నంబర్‌కు డేటాను పంపిస్తే వారితో భారీగా డబ్బులు ఫోన్‌పే చేయించుకుని వారికి డూప్లికేట్ ఆర్‌సిలు, కార్డులను తయారు చేసి కొరియర్, పోస్టు ద్వారా పంపేవారని డిఎస్పీ తెలిపారు. ఈ రికవరిలో పాల్గొన్న కర్నూలు త్రీటౌన్ సిఐ శేషయ్య, నాగశేఖర్, ఎస్‌ఐలు చంద్ర, మల్లికార్జున, అంజినప్ప, రహిమాన్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు (వాసు),శేఖర్, చంద్రబాబునాయుడు, కిరణ్ కుమార్, మహేష్, పరమేశ్వరుడు, వీరబాబు, రాజులను డిఎస్పీ అభినందించారు.



నకిలీ పివిసి కార్డులు, ఆర్‌సిలు



స్వాధీనం చేసుకున్న కార్లు

# సచివాలయాన్ని టాస్క్ ఫోర్స్ ప్రతినిధులు ఆకస్మికంగా తనిఖీ



**వెల్దుర్తి ,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని సచివాలయం 1 పరిధిలో ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై జిల్లా టాస్క్ ఫోర్స్ ప్రతినిధులు డిపిఎంయు డాక్టర్ ఉమాదేవి, ఎన్ హెచ్ఎం విజయరాజు సోమవారం అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సచివాలయం 1 చేరుకొని రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాత శిశు సంరక్షన పథకం,104, పలు ఆరోగ్య సేవలందిస్తున్న విధానంపై సిబ్బంది పేషంట్ల ద్వారా సమాచారం తెలుసుకున్నారు. గడపగడపకు వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుని పరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. రికార్డులు తప్పని సరిగా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామళ్ల కోట పిహెచ్సి వైద్యాధికారిని భువన తేజ, సూపర్వైజర్లు మోహన్, ఆనమ్మ, ఏఎన్ఎం రంగమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిని చంపిన ముద్దాయి అరెస్టు..రిమాండ్‌కు తరలింపు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల కేంద్రంలో జూలై 17న బస్టాండు సమీపాన జరిగిన హత్య కేసులో నింధితుని అరెస్టు చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకొంది. ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్ర బాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా ఏరిగేరి మండలం మల్కాపురం గ్రామానికి చెందిన బోయ దుల్లయ్యను మాధవరం గ్రామానికి చెందిన రామకృష్ణ కాలితో తన్ని మెడపట్టి తోసేశారు. వెల్లకిల పడిన దుల్లయ్యకు తల వెనుకభాగం బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. నింధితుడైన తలారి ద గ్గు రామకృష్ణను సూగూరు క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.అతని విచారించగా, దుల్లయ్య తనకు స్నేహితులని సరదాగా కాలితో తన్నేయడం వలన సిమెంట్ దిమ్మెకు తలకు తగిలి మృతి చెందినట్లు తెలిపారన్నారు. అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. డిఎస్పీతోపాటు సిఐ రామాంజులు, ఎస్.ఐ శివాంజులు, సిబ్బంది ఉన్నారు.



సూర్య



# పేదల సంక్షేమం..విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

– సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పేద విద్యార్థుల భవితకు సాంఘిక సంక్షేమ వసతి గృహాలు సోపానాలుగా నిలుస్తున్నాయని వసతి గృహంలోని బాలికలు బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ వికలాంగ వయోవృద్ధులు, సచివాలయ, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన మంత్రి సోమవారం కలెక్టర్ రాజకుమారితో కలిసి స్థానిక గిరినాథ్ సెంటర్‌లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల పోస్ట్ మెట్రిక్ వసతి గృహం 1,2ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఎన్ని గదులు, ఒక్కొక్క గదిలో ఎంతమంది బాలికలు ఉన్నారు, ఏయే తరగతి వారు వసతిగృహంలో ఉన్నారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. గదులన్నీ శుభ్రంగా ఉన్నాయా ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజు బాలికలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా,



బాలికలతో వసతులు గురించి అడిగి తెలుసుకుంటున్న మంత్రి, కలెక్టర్ రాజకుమారి

వంటగది, వంటపాత్రలు శుభ్రం చేసే ప్రదేశాలు, బాత్‌రూంలు, మరుగుదొడ్ల పరిశుభ్రంగా ఉన్నాయా లేదా వాటి నిర్వహణ, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న వేళలు, వసతి గృహ నిర్వాహకుల పనితీరు తదితర అంశాలలో వసతి గృహంలోని బాలికలను, సిబ్బందిని ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమాన్ని అందిపుచ్చుకుని పేద విద్యార్థులు ముఖ్యంగా బాలికలు బాగా



బాలికలతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి, కలెక్టర్‌లు

చదువుకుని ఉన్నతస్థాయిలో స్థిరపడాలని మంత్రి ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ పేద సంక్షేమం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను అర్హులైన పేద లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వసతి గృహంలోని బాలికలతో కలిసి మంత్రి, కలెక్టర్ భోజనం చేసి ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈకార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారులు, హాస్టల్ వార్డెన్స్, వసతి గృహ నిర్వాహకులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే బలిజలకు న్యాయం

- నామినేటెడ్ పదవులు పొందిన వారికి రోపా ఘనంగా సన్మానం
- జనాభా దామాషా ప్రకారం బలిజలకు రాజకీయ అవకాశం ఇవ్వాలి




**కర్నూలు, మేజర్ న్యూస్ :** బలిజలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి కర్నూలు బలిజ సంఘం తరపున నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవులు పొందిన మైలేరి సురేఖ, యుద్ధం వెంకట రమణలకు ఘన సన్మానం చేశారు. కర్నూలు నగరంలోని డివిఆర్ హోటల్‌లో రాయల్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (రోపా) ఆధ్వర్యంలో బలిజల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమావేశంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు నూతన చైర్మన్ మైలేరి మల్లయ్య సతీమణి మైలేరి సురేఖ, ఉలిందకొండ సింగిల్ విండో చైర్మన్ యుద్ధం వెంకట రమణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు కోనేటి చంద్రబాబు, అహోబిల బలిజ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్, రోపా అధ్యక్షులు చింతలపల్లి రామకృష్ణ, జనరల్ సెక్రటరీ కోనేటి వెంకటేశ్వర్లు ...మాట్లాడుతూ ు "కూటమి ప్రభు త్వం అధికారంలోకి రావడంలో బలిజలు కీలక పాత్ర పోషించారు. జనాభా ప్రకారం నామినేటెడ్ పదవుల్లో మరింత ప్రాధాన్యం కల్పించాలి" అని పేర్కొన్నారు. నామినేటెడ్ పదవుల కేటాయింపులో సహకరించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి గారికి కృతజ్ఞతలు తెలిపారు."మా జనాభా అధికంగా ఉన్న మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలి" అని రోపా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకత్వం నుంచి చింతా సురేష్, జవ్వాజి రేఖ, పసుపల పవన్ కుమార్, కొణిదెల శ్రీనివాస్, పూజల రాము, కొండా విజయ్, జిల్లా బలిజ సంఘం నేతలు అంచ పెద్ద స్వామి, కొట్టే చెన్నయ్య, బిఎ శ్రీనివాసరావు, దంతెల రమణ, యుద్ధం శ్రీకాంత్, తుళువ గోపాల్, రామనాథ్, బాలరాజు, సుబ్రమణ్యం, బత్తుల గంగాధర్, గన్నపురెడ్డి శ్రీనివాస్, మధుసూదన్ రావు, మణికంఠ హోమ్స్ లక్ష్మి నారాయణ, బీఎస్ఎన్ఎల్ ఆంజనేయులు, బుర్రా చంద్రమోహన్, లక్ష్మి నారాయణ, సహదేవుడు, మురళీ మోహన్, శైలేష్, అమర్, శేషు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓనా..? లేక ఎంపిపినా..?

- ప్రోటోకాల్ పాటించకుండా సర్వసభ్య సమావేశం
- అధికారులెవరు.. పాలకులెవరు..?
- సర్వసభ్యసమావేశంలో ఎంపిపికి దక్కని స్థానం
- అయోమయంలో సర్వసభ్యసమావేశ సభ్యులు

**కోసిగి మేజర్ న్యూస్ :** మండలంలో ప్రతి మూడునెలలకు ఒకసారి సర్వసభ్య సమావే శంను ఏర్పాటుచేస్తారు. ఆ సర్వసభ్యసమా వేశం అసెంబ్లీ సమావేశంతో సమానంగా గౌరవించి సర్వసభ్య సమావేశంలో ఎంపిడిఓ ఎవరో.. ఎంపిపి ఎవరో...? తెలియని పరిస్థితని సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. సర్వసభ్య సమావేశంకు ఎంపిపి అధ్యక్షతన జరుగుతూ ఎంపిపిని అధ్యక్ష స్థానంలో నుండి పక్కకు కూర్చోపెట్టి ఎంపిడిఓ సర్వ అధికారిగా పాలకుడిగా కొన సాగడంతో ప్రజాప్రతినిధులు అయోమయం లో పడ్డారు. సభ అధ్యక్షులుగా ఎంపిపినా..? ఎంపిడిఓనా..? అనే అయోమయంలో ప్రజా ప్రతినిధులు కొనసాగడం జరిగింది. సర్వము ఎంపిడిఓ సమావేశంను కొసాగించడంతో ఎంపిపికి దక్కాల్సిన గౌరవం కూడా దక్కలేదని ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు. కేవ లం సర్వసభ్య సమావేశానికి పేరుకే ఎంపిపి అధ్యక్షుడని మిగతాది ఎంపిడిఓ అధ్యక్షుడుగా కొసాగారని విమర్శలు వనిపించాయి. ఎలాగో అలాగ సమావేశం మాత్రం పూర్తిచేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖ అధికారులు సమస్యలను తెలిపారు.

తల్లికి వందనం అడిగితే ఎగతాళి చేస్తున్నారు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం కొంతమంది పిల్లలకు రాకపోవడంతో సచివాలయం దగ్గరకు తల్లులు వెళ్ళడం జరిగిందని ఎంపిటిసి దేవమ్మ అన్నారు. అయితే సచివాలయానికి వెళ్ళి తల్లికి వందనంపై ప్రశ్నిస్తే సచివాలయ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులను చూసి నవ్వుతూ.. ఎగతాళి చేస్తూ పట్టించుకోవడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తంచేసింది. తల్లికి వందనం అడిగితే ఇంత నిర్లక్ష్యంగా విద్యార్థుల



ఎంపిపి స్థానంలో కూర్చున్న ఎంపిడిఓ పక్కనే కూర్చున ఎంపిపి

తల్లిదండ్రులను అవమానించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదుచేసింది.

# కోతకు గురైన తెలుగు గంగ కాలువ

## నీటి ప్రవాహాన్ని తగ్గించి చర్యలు చేపట్టిన అధికారులు



మంగలేటి కాల్వ దగ్గర కోతకు గురైన తెలుగంగ కట్ట



తాత్కాలికంగా మరమత్తు చేపట్టిన దృశ్యం

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి వెలుగోడు మండలం బోయ రేవుల గ చిన్న దేవలాపురం గ్రామాల మధ్య తెలుగు గంగ కాలువ కోతకు గురైనది. తెలుగంగ కాలువ రెండో బ్లాక్ దాటిన తర్వాత మంగలేటి కాల్వ దగ్గర బ్లాక్ నందు వర్షానికి తెలుగు గంగ కట్ట మట్టి నెమ్మదిగా నీటి ప్రవాహానికి కొట్టుకోపోవడం మొదలైంది. అక్కడ లైనింగ్ పనులు పూర్తి కాకపోవడంతో తెలుగుగంగా కట్ట నీటి ప్రవాహానికి కొట్టుకుపోతుందని స్థానిక రైతాంగం నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. విషయం తెలుసుకున్న తెలుగు గంగ అధికారులు కాలువకు నీటి ప్రవాహాన్ని తగ్గించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. కోతకు గురైన కట్ట ను తాత్కాలికంగా అక్కడ ఉన్న మట్టితో మరమ్మతులు చేస్తుండగా జెసిబి రిపేర్ అవడంతో పనులకు బ్రేకులు పడ్డాయని తెలుస్తుంది. తెలుగు గంగ కాలువకు ఒక్కసారిగా నీటి ప్రవాహం తగ్గడంతో చుట్టుపక్క గ్రామాల రైతాంగం ఆందోళన పడ్డారు. ఏం జరిగిందోనని విషయం ఆరా తీశారు. చివరికి మంగలేటి కాల్వ దగ్గర తెలుగంగ కట్టకి మరమ్మతులు పనులు జరుగుతున్నాయని తెలియడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగలేటి కాల్వ దగ్గర తెలుగు గంగ కట్టకు లైనింగ్ పనులు చేయకపోవడంతో అధిక నీటి ప్రవాహానికి కట్ట బీటలు వారిందని గత సంవత్సరం కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సరైన చర్యలు తీసుకోకపోవడంతో ప్రస్తుతం తెలుగు గంగ కాలువ కోతకు గురైందని రైతులు ఆరోపిస్తున్నారు. భారీ వర్షాలు పడితే పూర్తిస్థాయిలో తెలుగు గంగ కట్ట తెగే అవకాశం ఉందని అధికారులు చర్యలు తీసుకొని శాశ్వత మరమ్మతులు పనులు చేపట్టాలని రెండు మండలాల రైతాంగం కోరుతున్నారు. మంగలేటి కాల్వ ద్వారా మోత్కూరు చెరువును నీటితో నింపుతున్నట్లు తెలుస్తుంది.

# జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. డిజిపి హెడ్ క్వార్టర్ నుంచి సాధారణ బదిలీలో భాగంగా జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా శ్రీనివాస్ రెడ్డి నంద్యాలకు వచ్చారు. జిల్లా హెడ్ క్వార్టర్‌లోని స్పెషల్ బ్రాంచ్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు సిఐలు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

– మంత్రి డోల బాల



మాట్లాడుతున్న మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో నాగంపల్లి సొసైటి చైర్మెన్‌గా నాగేశ్వర యాదవ్ ప్రమాణస్వీకార మహోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానంద రెడ్డిలు హాజరయ్యారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి వీరికి ఘన స్వాగతం పూలమాలలతో పలికారు. అనంతరం సొసైటి చైర్మెన్‌గా నాగేశ్వర యాదవ్, డైరెక్టర్లుగా రాధాకృష్ణా రెడ్డి, హుస్సేనయ్యలు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ప్రజల క్షేమం కోరుకుంటుందన్నారు. గత పాలకులు రైతులను పట్టించుకోలేదని అన్నారు. రైతులకు ఎన్నడూ లేని విధంగా రాయితీపై పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులను, విత్తనాలను అందిస్తామని అన్నారు. ఎక్కడైనా ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే తగిన చర్యలు తప్పవని అన్నారు. మండలంలోని కొలనుభారతి, సంఘమేశ్వరం క్షేత్రాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కొత్తపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తదనంతరం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.7 వేలు జమకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాధిక, మండల ప్రత్యేక అధికారిణి చింతామణి, ఆర్డీఓ నాగజ్యోతి, తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరీ, మండల కన్వీనర్ నారపు రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ లింగస్వామి గౌడు, క్లో క్లస్టర్ అమర్నాధ్ యాదవ్, మాజీ కన్వీనర్లు చంద్రశేఖర్ రెడ్డి, జెడ్డు వెంకట్ రెడ్డి, సహదేవుడు, జహరుల్లా, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.